# కూపస్థ మండూకం




కొలనుపాక
మురళీధరరావు

"**మ**మ్మీ" 'కూపస్థ మండూకం' అంటే ఏంటీ అడిగింది స్కూలు బ్యాగు సోఫాలో వేస్తూ తల్లి పల్లవిని.

"రాగానే ఏంటో నీ ప్రశ్నలు !" నేను పనిమీద ఉన్నాను మీ తాతగార్ని అడుగు తనకు తెలిస్తే గదా చెప్పడానికి తెలివిగా తప్పించుకున్నాను అనుకుంది తనకు తానే పల్లవి.

"ఎప్పుడూ ఇంతే, ఏం అడిగినా చెప్పవూ. గొణుక్కుంటూ తన గదిలోకి వెళ్ళింది సుష్మ. అసలు మమ్మీకి తెలుగు వస్తుందా అనే సందేహంతో.

స్కూలు బట్టలు మార్చుకుని మెల్లగా తాతగారి గదిలోకి చేరింది, అప్పటికే తమ్ముడు ప్రదీప్ కూడా తాతగారి ఒళ్లో కూర్చున్నాడు.

ఇంకా చిన్న పిల్లాడిలా తాత గారి ఒళ్ళో కూర్చున్నావేంట్రా, వాడేమో అప్పర్ కేజీ చదువుతున్నాడు. అమ్మ ఎప్పుడూ బిజీ బిజీ, నాన్నగారేమో ఆఫీసు బిజీ బిజీ ఇక తమతో కబుర్లు చెప్పేది తాతగారే. స్కూళ్ళనుండి రాగానే గబగబా బట్టలు మార్చుకొని కాళ్ళు ముఖం కడుక్కొని తాతగారి దగ్గర చేరడం అలవాటైంది. సుష్మ సెవన్తు మరి ప్రదీప్ అప్పర్ కేజీ, ఇద్దరిది జూబ్లీహిల్స్‌లో "సంస్కృతి", "ఆకృతి" పాఠశాలలు అనే బదులు కార్పోరేటు స్కూలులో చదువు తున్నారు.

తల్లిదండ్రులు ఎప్పుడూ బిజీగా ఉంటారు గనుకు తాతగారితో కబుర్లు చెప్పు కుంటూ వారికి వచ్చిన సందేహాలు తీర్చు కుంటారు.

"తాతయ్యా! "కూపస్తమండూకం" అంటే ఏంటీ... సుష్మ అడిగింది.

మీరు ప్లాట్లలో ఉన్నారు కనుక కూపము తెలియదూ మరి మండూకం తెలి యదు గదరా.

అవును తాతయ్య ! ఇద్దరు ఒకే సారన్నారు... అమాయకంగా.

కూపం అంటే బావి దాన్ని నుయ్యి అని కూడా అంటారు.

ఇప్పుడు తెల్సింది మా స్కూలుకు వెళ్ళేదారిలో వుంది, తెలివిగ అంది సుష్మ.

మరి మండూకమంటే !

బెకబెకలాడుతూందే, రాత్రిపూట ఎక్కువగా కాల్వల పక్క వానపడుతూంటె విన్నారా?

ఆఁ!విన్నాం కప్పగద తాతయ్య.

ఔను చక్కగా చెప్పారు.... మెచ్చు కున్నాడు తాతయ్య.

"ఇక కూపస్త మండూకమంటే నూతి లోని కప్ప" అని అర్థం.

"తాతయ్య కప్ప నూతిలో ఉండకుంటే నేల మీద ఉంటుందా" అమాయకంగా అడిగాడు ప్రదీప్.

"మొన్న మనమేడ మీద తూములో నుంచి వచ్చింది అదేకదూ కప్ప బెక బెక లాడుతూ బయట వాన పడుతూంది నాకు భయమేసింది" అన్నాడు ప్రదీప్ తాతయ్య దగ్గరికి జరుగుతూ.

"మా హిస్టరీ మేడం మా లల్లీని పట్టుకుని నీవు ఉత్త కూపస్తమండూకం" అంది.

'ఎందుకు అలా అన్నది మీ మేడం.'

"తాజ్‌మహల్ ఎక్కడ ఉంది అని అడిగితే."

"సికింద్రాబాదులో, ఆబిడ్స్‌లో ఉన్నది" అంది లల్లీ.

"క్లాస్‌రూం అంతా నవ్వింది.నాక్కూడా నవ్వు వచ్చింది."

"మరేమో ది గ్రేటు కాకతీయ రాజధాని ఏది? ఎక్కడ ఉంది?" మరో ప్రశ్న వుంది. లల్లీ మేడం ఎయిర పోర్టు వెళ్ళే దారిలో బేగంపేట దగ్గర వుంది టక్కున జవాబిచ్చింది.

'యూ....షటప్ అండ్ సిట్ డౌన్' అంది మేడం కోపంగా.

తరువాత మీరంతా కూపస్త మండూ కాలు, హిస్టరీ, జాగ్రఫీ తెలియదు, ఇంతలో పీరియడ్ అయిపోయింది. మేం ఇళ్ళకు వచ్చాం అంది సుష్మ.

తాతయ్య ఇంతకూ కూపస్తమండూకం అంటే చెప్పనే లేదు అడిగింది.

సరే ! ఇక వినండి.

ఒక ఊరిలో ఒక బావిలో కప్ప ఉంటుండేది

ఆ కప్ప బావిలో అటూ ఇటూ గెంతుతూ ఎంత బావుంది, ఎంత హాయిగ, విశాలంగా ఉంది బలేగా చిన్న పురుగులు తిండికి దొరుకుతున్నాయి. ఈ ప్రపంచం ఎంతో బావుంది అనుకుంటూ కాలం గడుపుతూంది.

కొంతకాలం గడిచిన తరువాత బావిలో నీళ్ళు తగ్గిపోతూండటం గమనించి దిగులు పడసాగింది.

ఒకరోజున ఎవరి బిందెలోకో నీళ్ళు తోడుతూంటే వచ్చి చేరింది. ఛీ ! పాడు కప్ప అనుకుంటూ బిందెడు నీళ్ళను పారబోసింది లక్ష్మి, కప్ప బెక బెక లాడుతూ దగ్గరిలోనే వున్న పొదలోకి దూరింది.

భయపడుతూనే బురదగుంట ఉన్న ట్టుంది. బిక్కు బిక్కుమంటూ ఓ పక్కకు చేరింది. సందడి తగ్గింది. చుట్టుపక్కల చూసింది. అంతా కొత్తగా ఉంది. దూరాన పెద్ద పెద్ద మేడలు, కరెంటు దీపాలు, వచ్చిపోయే వాహనాలు బెకబెకలాడుతూనే బెదురు బెదురుగ కప్ప కొంచెం ముందుకు గంతు వేసింది. ఆగు!

## హైకూలు

కొండపక్కన
వృద్ధాప్యాన్ని మోసుకెళ్తూ
పిల్లకాలువ

రాలిన పువ్వు
తిరిగి కొమ్మకు చేరుతూ –
సీతాకోక

వెన్నెల్ని స్నానిస్తూ
చీకటిని మరిచాడు
గుడ్డివాడు.

ఎండు కొమ్మకు
చిగురు చైతన్యంలా
ఆమె ఉత్తరం

చీకటి వృక్షం
ఆకులన్నీ రాల్చేసి
తారల్ని అతికించుకుంది.

ఒంటరికొమ్మ
ఆకులన్నీ రాలాయి
పూలు బెంగతో

వాన వెలిసింది
ఇపుడు, నీ జ్ఞాపకాలు
నన్ను తడుపుతూ

దిగులు చెట్టు
రాలుతున్న ఆకులతో
శిశిర సంధ్య

– డా|| రూప్‌కుమార్ డబ్బీకార్

ఎవర్నీవు? బెక బెకలాడింది మరో కప్ప, అటువైపు తిరిగి చూసింది. తన జాతి మాదిరిగ ఉంది, కానీ

సున్నితంగా పచ్చగ నిగనిగలాడు తూంది. తనవైపు చూసుకుంది పీలగా ఉంది.

ఏ ఊరు మనది, ఈ ఊరికి ఎలా రాగలిగినవ్ బెకబెకలాడింది.

నేను బావిలో నుండి వచ్చాను. మరి నీవు?

ఈ బురదగుంటలో కాపుర ముంటున్న బెక బెకలాడుతూ దగ్గరికి వచ్చింది.

'అమ్మో దగ్గరికి రాకు, నాకు భయ మేస్తూంది' సన్నగ బెకబెకలాడింది నూతిలో కప్ప.

'భయం లేదు. నేనున్నాగా, ధైర్యం చెప్పింది... పొద లోని కప్ప స్నేహ భావంతో, భావి కంటేఎంత పెద్దగా వుంది, ఆశ్చర్యంగా చుట్టు ప్రక్కలకు చూస్తూ. ఇంకేం చూశావు నీ బావి, నీ ప్రపంచం అనుకుంటున్నావా, నా పొదనుండి బయటకు వచ్చి చూడు నీకు తెలుస్తుంది, నీవు ఇంతకు ముందున్న బావి ఎంత ఇరుకైందో'.

నిజమే మరి

ఇక్కడ కొంతకాలం గడిచింది బావిలో కప్ప కొంచెం తెలివి మీరింది.

ఇన్నాళ్ళు ఆ బావిలో ఎలా వున్నానో అనుకుంది. ఒకరోజు రోడ్డు వెడల్పు చేయాలంటూ వచ్చిన సిబ్బంది పొదను త్రవ్వి ట్రాక్టరుపై వేసుకొని మట్టితో పాటు ఊరవతల చెరువు తట్టు వైపుకు తరలించారు. 'బతుకు జీవుడా' యనుకుంటూ ఆ రెండు కప్పలు చెరువు లోకి దూకాయి.

అబ్బో ఎంత పెద్దగ ఉంది, పైన ఆకాశం, నక్షత్రాలు, చంద్రుడు, రాత్రి అంటే ఇదేనా? అడిగింది బావిలో కప్ప, పొద కప్పను చూసి.

అవును అన్నట్టు బెకబెకలాడింది.


'ఎవరు మీరు' బొంగురు గొంతు కతో బెకబెకలాడుతూ గోంద్రుకప్ప భయంకరంగ అడిగింది. బావిలో కప్ప భయపడుతూ పొద కప్ప పక్కకు నక్కింది.

'ఎవరంటే మాట్లాడరేం' గద్దిం పుగా మరోసారి బెకబెకలాడింది భీకరంగా,

'నేను పొదలోని కప్పను మరి ఇది బావిలో కప్ప' కొంచెం ధైర్యంగా చెప్పింది. అంతకు ముందే గోంద్రు కప్పను చూసింది కాబట్టి గట్టి గట్టిగా తానూ బెకబెక లాడింది.

కప్పలరాజు దగ్గరకు తీసు కెళ్ళింది ఆ గోంద్రుకప్ప, అప్పుడు ఈ కప్పలను జూసి జాలిపడి సరే బుద్ధిగ బదకండి అంటూ పెద్దరికంతో బెకబెక లాడింది.

బావిలో కప్పకు అంతా కొత్తగా ఉంది, చెరువులోని దరి చాలా దూరమనిపించింది. ఏవో చిన్న చేప పిల్లలను తింటూ పురుగులను తింటూ కాలం వెళ్ళబుచ్చు తూంది. బావి కంటే చెరువే పెద్దగ ఉంది, ఈ ప్రపంచం ఎంతబావుంది, తాబేళ్ళు, పెద్ద పెద్ద చేపలు, ఆ చేపలు పట్టుకునే జాలర్లు, వలలో చిక్కుకున్న చేపలను చూస్తే జాలి అని పిస్తుంది, తనేం చేయలేక రాళ్ళప్రక్కన చేరింది. మెల్లమెల్లగా చెరువు జీవితానికి అలవాటు పడింది. అమాయకత్వం, పల్లెటూరి తనం కొంచెం కొంచెం తగ్గిపోతూ తెలివిగ మెలగ సాగింది.



తూ.గో.జిల్లా ఏడిదలో నిర్మించిన డా॥దాసరినారాయణరావు మల్టీపర్పస్ భవన్ ప్రారంభోత్సవం సందర్భంగా కవి అదృష్టదీపక్‌ను సత్కరిస్తున్న సంస్థ మేనేజింగ్ ట్రస్టీ కామన ప్రభాకర రావు.

"అయిపోయిందా కథ" అడిగాడు ప్రదీప్ నిరుత్సాహంగ

బయట ఎవరో వచ్చినట్టుంది, కాలింగ్‌బెల్ కొడ్తూ ఉన్నారు.

"నే వెళ్ళి చూస్తా" అంటూ... వెళ్ళింది సుష్మ.

"హాయ్ అంకుల్, శరత్ అంకుల్ వచ్చారు" సంబరంగ అతని దగ్గరకు చేరింది.

"ఏం రా బావున్నావా? వాడేడి మీ యిద్దరికి ఓ మంచి కబురు పట్టు కొచ్చాం" అన్నాడు సోఫాలో కూర్చుంటూ.

ఎవరూ శరత్ బాబేనా... అంటూ పరంధామయ్య గారు ప్రదీప్ చేయి పట్టుకుని బయటకు వచ్చాడు.

''ఏం మావయ్యా బావున్నారా'' అక్కయ్య బావగార్లు లేరా!... అడిగాడు శరత్.

"మా అక్కయ్య లోపలుంది. మా బావగారు ఇంకా ఆఫీసు నుండి రాలేదు.

అరే శరత్ ఎప్పుడొచ్చావ్? కాఫీ కప్పు చేత బట్టుకుని బయటకు వచ్చింది పల్లవి.

"ఉండు నీక్కూడా కాఫీ తెమ్మం టాను".

"శుష్మీ మామకు కాఫీ పట్రా" పురమాయించింది.

"మమ్మీ ఎప్పుడూ అంతే ఎవరైనా రాగానే పని చెబుతూంది" అనే భావనా ముఖంతో కాఫీ తీసుకురావడానికి కిచెన్‌లోకి వెళ్ళింది శుష్మ.

'ఏంటీ విశేషాలు?' అడిగింది పల్లవి.

నాల్గురోజులు సెలవులు రేపటి నుండి సిటీ వదిలి అలా బయటకు వెడదాం అను కుంటున్నా, బెంగుళూరు, హంపి, విజయ నగరం మా స్టూడెంట్స్ కూడా అటు వైపే ఎక్స్‌కర్షన్ టూరు వేసుకున్నారు.

మీరూ రండీ, మీకు కూడా నాలుగు రోజులు సెలవే గదా, పిల్లలకు కూడా కొత్త ప్రదేశాలు, వింతలు, విడ్డూరాలు చూసినట్టుం టుంది.

"నాకు మా క్లబ్ సెలబ్రేషన్ రోజులు చాలా బిజీగా ఉన్నాను" అంది స్టైలుగా.

ఇంతలో హలో శరత్, ఎలా ఉన్నావ్... శేఖర్ బ్రీఫ్‌కేసు టీపాయి మీద పెట్టి శరత్ పక్కనే కూర్చున్నాడు. గబగబా పల్లవి వేడి వేడి కాఫీ పట్టుకువచ్చింది శేఖరు కాఫీ తాగుతూ ఏంటీ విశేషాలు... శరత్ వైపు చూస్తూ...

ఏం లేదు, బావగారూ! నాలుగు రోజులు సెలవులొచ్చాయి,అలా బయటకి వెళ్ళి జాలీగా గడుపుదాం అనుకున్నాం పిల్లలు నేను. మీరుకూడా వస్తే ఏంచక్కా ఎంజాయి చేయ వచ్చు.

అబ్బో నేనా! నాకు కొత్త ప్రాజెక్టు వర్క్ వచ్చింది. నో హాలిడేస్, బిజీ బిజీ.

అబ్బ ఎప్పుడూ మీరిద్దరు బిజీ బిజీ మీ పిల్లలు ఈ అపార్టుమెంటు వదిలి బయటకు రారు, వాళ్ళను కూపస్త మండూకాల్లా తయారు చేస్తున్నారు... అన్నాడు కొంచెం చొరవ తీసుకుంటూ.

ఏం చేస్తాం. చెప్పు కొందరి జీవితాలు అంతే, నిస్పృహగా అన్నాడు శేఖరు.

సరే పిల్లల్ని పంపండి మాతోపాటు బెంగుళూరులో విశ్వేశ్వరయ్య మ్యూజియం, హంపి, విజయనగరాలలో శిల్పాలు, కావేరి జలాశయం, టిప్పు సుల్తాన్, మైసూరు బృందా వన్ గార్డెన్స్ అన్నింటితో పాటు ఇస్కాన్ టెంపుల్ అని చెబుతూంటే కళ్ళార్పకుండా పసిపిల్లలు శరత్ వైపు చూస్తున్నారు.

ఏమోరా మాకు తిరిగే ఓపిక, కోరిక లేదు. ఇది పోటీ యుగం, ముక్తకంఠంతో అన్నారు పల్లవి శేఖర్లు.

సరే పిల్లల్ని నే తీసుకువెడతా, మీరేం అభ్యంతరం చెప్పకండి, రేపు సిద్ధంగా ఉండండి, ఈ యిద్దర్ని నేను తీసుకువెళ్ళి మీకు మళ్ళీ భద్రంగా ఒప్పచెబుతానుగా.

పిల్లలు తల్లిదండ్రుల ముఖాల వైపు చూస్తున్నారు. ఆశగా ఆ కోరిక తీరుతుందో లేదోనని బేలగా. ఏమనుకున్నారో ఏమో, ఓ.కే. అలాగే తీసుకువెళ్ళు అన్నారు పల్లవి శేఖర్లు.

బలే బలే మా మంచిడాడీ, మా మంచి మమ్మీ.. ఇద్దర్నీఆనందంతో కౌగిలించుకున్నారు.

అనుకున్నట్టుగా బెంగుళూరులో విశ్వేశరయ్య మ్యూజియం గురించి విశదంగా శరత్ వివరిస్తూంటే ఆ చిన్నారుల ఆనందాలకు అవధుల్లేవు. ఆశ్చర్యంతో కళ్ళు తెరచి, నోరు విప్పి మరోసారి ఆనందంతో అన్ని విషయాలను సందేహాలను శరత్ అంకుల్‌తో తెలుసుకుంటూ సంతోషించగా, టిప్పు సుల్తాన్ ధైర్య సాహస గాధలతో పాటు ఆనాటి చరిత్ర ఆంగ్లేయులతో పోరాటాలు జన్మభూమికై ప్రాణాలర్పించిన చోట సమాధి చూడగానే ఆ చిన్నారి గుండెల్లో ఏదో తెలియని భావంతో భక్తితో ఆ సమాధి చుట్టూ తిరిగారు.

హంపి, విజయనగరాలలోని శిల్ప చాతుర్యాలను తిలకిస్తూ ఆనాటి నగర వైభవాన్ని చాటి చూపె శిల్ప మూర్తులను చూసి ఎంతో ఉప్పొంగిపోయారు. కావేరి నదిపై ఆనకట్ట జలాశయం చూసి మురిసిపోయారు. ఇంకా బృందావన్ గార్డెన్స్‌లో ప్రతి మొక్కతో ఆడు కుంటూ పూలతో పలకరించుకుంటూ హాయిగ గడిపారు.

ఆ చిన్నారుల హృదయాలు మన స్సులో ఎంతో ఆహ్లాదకరంగా వారి ముఖాలు తృప్తిగ కళ్ళలో కాంతులు వెద జల్లగ ఇంతకాలం ఫ్లాట్లలో, అపార్టు మెంటులలో మగ్గిపోయిన తమ జీవితాల్లో జ్ఞానజ్యోతులు వెలుగు వెలిగినట్టుగ సుష్మ భావించి థ్యాంక్యూ శరత్ అంకుల్ మీ మేలు ఎప్పుడూ మరచిపోం. మేం ఇప్పుడు కూపస్త మండూకాలం కాం. తిరుగు ప్రయాణంలో శరత్‌బాబుకు ఎంతో కృతజ్ఞతలు చెప్పాలని ఉన్నా ఆ చిన్నారి ఎదలలో మాటలు రాక భావసంపద ఉన్నా వారి చేతలద్వారా శరత్‌బాబును కౌగిలించుకున్నారు. ఆనం దంగా, ఆహ్లాదకరంగా, తృప్తిగా తనివితీరా తాము చూసిన విశేషాలను వింతలను తమ మనస్సులో దాచుకొని తమ మిత్రులకు చెప్పా లనే ఆరాటంతో హాయిగ ఆ రాత్రి నిదురించి, తెల్లవారే సరికి తమ తల్లిదండ్రుల వద్దకు చేరారు.

ఆ చిన్నారుల సంతోషకరమైన చూపు లను వారితాతగారు చూసి అర్థం చేసుకున్నారు. వారి ముఖాలలో ఎంతో తెలివి, ఆనందం కొట్టొచ్చినట్టు కనబడింది. మమ్మీ, డాడీ ఒళ్ళోకి చేరిన ఆ చిన్నారులను చూస్తూ, మేం తప్పు చేస్తున్నామా అనే భావన కల్గింది, ఏడాది కోమారైనా కొత్త ప్రదేశాలను పిల్లలకు చూపిం చాలి, ఈ విశ్వం ఎంత విశాలమైందో తెలియ చేయడం తమ కర్తవ్యం కాదా... అనే ఆలోచన తళుక్కుమంది. ఆ చిన్నారులిద్దర్ని తమ అక్కున చేర్చుకొని తమ పిల్లలను కూపస్త మండూ కాలుగ చేయబోమని మనసులో అనుకున్నా రిద్దరు ఒకేసారి.

